ఇంటర్ పరీక్షలు షురూ

- మొదటి రోజు ప్రశాంతం
- సెంటర్లను తనిఖీ చేసిన వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య

గిర్మాజీపేట, ఫిబ్రవరి 28 : వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ప్రశాంత వాతావరణంలో ఎగ్జామ్స్ జరిగాయని డీఐఈవో కాక మాధవరావు తెలిపారు. ఇంటర్ ఫస్టియర్ తెలుగు/సంస్కృతంలో 5363 మందికి 269, ఒకేషనల్ కోర్సులో 1183 మందికి 98 కలిపి మొత్తం 367 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఎలాంటి మాస్ కాపీయింగ్ జరుగలేదన్నారు. వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య స్టేషన్‌రోడ్‌లోని కృష్ణాకాలనీ కళాశాల, పోచమ్మమైదాన్‌లోని ఎస్ఆర్ బాలికల కళాశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, సౌకర్యాలను పరిశీలించారు. పరీక్షలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పరీక్ష జరుగుతున్న తీరు, విద్యార్థుల హాజరు వివరాలను చీఫ్ సూపరింటెండెంట్లు, కళాశాలల ప్రిన్సిపాళ్లు కలెక్టర్‌కు వివరించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా మౌలిక వసతులు ఉండేలా చూసుకోవాలని తహసీల్దార్ మమ్మద్ ఇక్బాల్‌ను ఆదేశించారు. కలెక్టర్ వెంట ఆర్ఐ జలపతి, సిబ్బంది ఉన్నారు.

గిర్మాజీపేట: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

ప్రశాంతంగా పరీక్షలు ప్రారంభం..

హనుమకొండ సిటీ: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం సంస్కృతం, తెలుగు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఇంటర్మీడియట్ జిల్లా విద్యాశాఖ అధికారి గోపాల్ బుధవారం వెల్లడించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 53 కేంద్రాల్లో జనరల్, ఒకేషనల్ కలిపి 20,712 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా, 726 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ జరుగలేదని, పటిష్టమైన ఏర్పాట్ల మధ్య పరీక్షలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.

ఇంటర్ పరీక్ష కేంద్రాల తనిఖీ

సుబేదారి : ఇంటర్ వార్షిక పరీక్షల సందర్భంగా పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా బుధవారం హనుమకొండలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. పరీక్షలు సజావుగా జరిగేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలి : కలెక్టర్

ఖిలావరంగల్, ఫిబ్రవరి 28: వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ పీ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టరేట్‌లో బుధవారం 11 మండలాలు, వర్ధన్నపేట, నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో అందిస్తున్న నీటి సరఫరాపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీటి ఎద్దడి తలె త్తే అవకాశం ఉన్న గ్రామాలను ముందస్తుగా గుర్తించి ప్రణాళికాబద్ధంగా మిషన్ భగీరథ నీటిని క్రమం తప్పకుండా సరఫరా చేయాలన్నారు. మిషన్ భగీరథ ఏఈలు గ్రామాల్లోకి వెళ్లి క్షేత్రస్థాయిలో నీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి సరిచేయాలన్నారు. సమీక్షలో జడ్పీ సీఈవో రాంరెడ్డి, డీపీవో కల్పన, ఎస్ఈ రాములు, డీఆర్డీవో పీడీ కౌసల్యదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత పాల్గొన్నారు.

కాంగ్రెసోళ్లు, పోలీసులు కుమ్మక్కయ్యారు

- తప్పుడు కేసులు బనాయించి చిత్రహింసలు పెట్టారు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- సమావేశంలో బాధిత బీఆర్ఎస్ నాయకులు

మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

ఆత్మకూరు, ఫిబ్రవరి 28 : కాంగ్రెసోళ్లు, పోలీసులు కొంతమంది కలిసి తమపై తప్పుడు కేసులు నమోదు చేసి, రాత్రి వేళ ఇంట్లో నుంచి ఉగ్రవాదులు, దొంగలను పట్టుకుని ఈడ్చుకు వెళ్లి విచక్షణా రహితంగా చితకబాదిన వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని బాధిత బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూరులో బీఆర్ఎస్ నాయకులు, వైస్ ఎంపీపీ జాకీర్‌అలీ, రేవూరి సుధాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నేరెళ్ల కమలాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, ఆవుల శ్రీనివాస్, వంచ సాంబశివారెడ్డి, కాంతాల రవీందర్ రెడ్డి, వేల్పుల గణేశ్, రేగుల కిశోర్ మాట్లాడుతూ. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పోలీసులతో ఫ్రెండ్లీగా ఉన్నామన్నారు. సమ్మక్క-సారలమ్మ దేవతల సాక్షిగా తాము తప్పులు చేయలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దేవతల దర్శనానికి వస్తున్నాడని తె లుసుకొని అక్కడికి వెళ్లి జై తెలంగాణ, జై చల్లా నినాదాలు చేశామని, అలా చేయ డం తప్పా అంటూ పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల విధులకు ఎలాంటి ఆ టంకం కల్గించలేదన్నారు. జాతరలో 100సీసీ కెమెరాలు ఉన్నాయని, అందులో చూడాలన్నారు. 2014 లో ఇక్కడ సీఐగా పని చేసిన కిశోర్‌కుమార్ ఇదేవిధంగా తమ నాయకులను విచక్షణా రహితంగా కొట్టారన్నారు. జిల్లా ఉన్నతాధికారులు విచారించి ఆయనను సస్పెండ్ చేశారని, అది మరిచిపోయి ప్రస్తుతం ఏసీపీగా ఉన్న కిశోర్‌కుమార్, మరి కొంత మంది పోలీస్ అధికారులు కలిసి నానా బూతులు తిడుతూ బట్టలు ఊడదీసి కొట్టారని, తాము చచ్చి పోయినట్లే నని ఆవేదన వ్యక్తం చేశారు. బెల్ట్, పట్టాలతో చెప్పరాని చోట కొట్టారని, పోలీసులపై నిజ నిర్ధారణ కమిటీ వేసి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. దామెర ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ సర్పంచ్‌లు మల్లయ్య, పున్నం సంప త్, రంపీస మనోహర్, నాయకులు రవీందర్, ఎండీ అంకూస్, నత్తి కర్ణాకర్, జంగ రవి, మల్లారెడ్డి, సుమన్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : HANAMKONDA
I.A. No. 1454 OF 2023
IN
O.S. No. 439 of 2022
Between :
A. Soundarya ...Petition/Plaintiff
And
Madisheit Jaya and Others ....Respondant/Defendant
NOTICE
To
R6) Akula Venkanna @ Venkateshwarlu S/o Late Sattaiah Age:45 Years, Occ: Business
R7) Akula Srinivas S/o. Late Sattaiah Age: 42 Years, Occ: Business Both are R/o.H.No.3-4-758/24/3, Srinivas Colony Balasamudramu, Hanumakonda City and District
R8) Akula Narender S/o. Late Sattaiah Age:40 Years, Occ:Business, R/o.H.No.7-2-15/A, Rajputh Colony, Hanumakonda City and District
Please take notice that the above I.A. under Section-5 of limitation Act filed by the Petitioner /Plantiff, against you to bring on record you in the above suit since you are the Lrs of deceased Akula Narsamma (Defendant No. 3) and the said case is posted on 05-03-2024 for your appearance Therefore you are hereby requested to appear before the said court on the said date at 10:30 AM either in person or through an advocate failing which the matter will be decided exparte.
(By the Order of the Hon'ble Court)
Sd/- Y. SHYAM SUNDER REDDY
ADVOCATE
1-8-403, Balasamudram, Hanamkonda, Warangal (U)Dist. Cell:9848389334

బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికీ తాగునీరు

కరీమాబాద్, ఫిబ్రవరి 28 : బీఆర్ఎస్ హయాంలో ఇంటింటికీ తాగునీరు అం దించినట్లు 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ అన్నారు. ఎస్ఆర్ఎర్‌తో టలో చేపట్టిన పైపులైన్ పనులను బుధవారం ఆమె పరిశీలించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు.

పైపులైన్ పనులు చేయిస్తున్న కార్పొరేటర్ పల్లం పద్మ

ఎగ్జిబిట్లను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఏకశిల హై స్కూల్‌లో సైన్స్ డే

నయీంనగర్ : కేయూ వంద్‌ఫీట్ల రోడ్డులోని ఏకశిల హై స్కూల్‌లో నేషనల్ సైన్స్ డేను ప్రిన్సిపాల్ శైలజారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సైన్స్ ఎక్స్‌బిట్స్‌ను ప్రదర్శించారు. కార్యక్రమంలో డైరెక్టర్ కొండల్‌రెడ్డి, అశోక్, చైతన్య, గుర్మీత్ కౌర్, వేణు పాల్గొన్నారు.

విలీన గ్రామాల అభివృద్ధికి అధిక నిధులు

మేయర్ గుండు సుధారాణి

వరంగల్, ఫిబ్రవరి 28 : విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి అధిక నిధులు కేటాయించినట్లు మేయర్ గుండు సుధారాణి అన్నారు. బుధవారం కార్పొరేషన్‌లో వర్ధన్నపేట నియోజవర్గంలోని 13 డివిజన్ల అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 13 డివిజన్ల పరిధిలో రూ.153 కోట్లతో 815 అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 91 కోట్ల వ్యయంతో చేపట్టిన 790 పనులు పూర్తి చేశామన్నారు. కార్పొరేటర్లు, అధికారులు సమన్వయంతో అభివృద్ధి పనులను పూర్తి చేయాలన్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయినా పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను తొలగించి వేరే వారితో పనులు చేయించాలని అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ తాగునీరు అన్ని గ్రామాలకు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్‌రావు, రాధికారెడ్డి, సిరంగి సునీల్ కుమార్, జన్ను షీభారాణి, జక్కుల రజిత, మునిగాల సరోజన, దివ్యవాణి, తూర్పాటి సులోచన, లావుడ్యా రవి, అరుణ, ఈఈ సంజయ్‌కుమార్, డీఈలు సంతోష్‌బాబు, రవికుమార్, సారంగం, ఏఈలు హరి, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న మేయర్ గుండు సుధారాణి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

సమగ్ర ప్రతిపాదనలతో రావాలి

- అధికారులపై ఎమ్మెల్యే గండ్ర ఫైర్
- శాయంపేటలో అధికారులతో సమీక్ష

శాయంపేట, ఫిబ్రవరి 28 : తాగునీటి సమస్య రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, అధికారులు అసమగ్ర ప్రతిపాదనలతో ఎందుకు వచ్చారని, జిల్లా స్థాయి అధికారులు ఎందుకు రాలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అధికారులపై ఫైర్ అయ్యారు. శాయంపేట మండల పరిషత్‌లో భగీరథ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, విద్య, వైద్యంపై బుధవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన 75 రోజులకు సమావేశం నిర్వహించినా అరకొర లెక్కలతో రావడంపై మండిపడ్డారు. మండల వ్యాప్తంగా తాగునీరు, రోడ్లకు సంబంధించి రూ.1.85 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటితో నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అనంతరం వివిధ గ్రామాలకు చెందిన 37 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ సుభాషిణి, ఎంపీడీవో ఫణిచంద్ర, భగీరథ డీఈలు శ్రీనివాస్, చంద్రునాయక్, ఇరిగేషన్ డీఈ గిరిధర్, పీఆర్ డీఈ లింగారెడ్డి, ఎంఈవో రమాదేవి పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు స్కూళ్లలో సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. వరంగల్ 17వ డివిజన్‌లోని గాడిపల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు సైన్స్‌పై క్విజ్, చిత్రలేఖనం, ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం హెచ్ఎం వెంకన్న విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నర్సంపేటలోని బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ప్రదర్శనలు ఇచ్చారు. మట్టెవాడ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు.

ఆర్ట్స్ కళాశాలలో జాతీయ సైన్స్ డే

హనుమకొండ, ఫిబ్రవరి 28 : సుబేదారిలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జాతీయ సైన్స్ డేను కళాశాల ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య అధ్యక్షతన నిర్వహించారు. నిట్ ఫిజిక్స్ ప్రొఫెసర్ దినకర్ మాట్లాడుతూ దేశ పురోగతికి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ హనుమంతు, రాజు, కళాశాల పీఆర్వో ఆదిరెడ్డి పాల్గొన్నారు.

మానవ పురోగతిలో సైన్స్ కీలకం..

పరకాల : మానవ పురోగతిలో సైన్స్ కీలకమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సంతోష్‌కుమార్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని సక్సెస్ స్కూల్‌లో వైజ్ఞానిక ప్రదర్శనను కౌన్సిలర్ మడికొండ సంపత్‌కుమార్ ప్రారంభించారు.

నయీంనగర్ : ఎగ్జిబిట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

నిట్‌లో..

హనుమకొండ చౌరస్తా : వరంగల్ నిట్‌లో నేషనల్ సైన్స్‌డే సెలబ్రేషన్స్‌లో భాగంగా ఎనర్జీ ట్రాన్సిషన్ అండ్ ఇండస్ట్రీ నీడ్ అనే అంశంపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ (హైదరాబాద్) శాస్త్రవేత్త నెట్టెం వెంకటేశ్వర్లు ఉపన్యసించారు. ఇన్‌చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ శరత్ బాబు వాతావరణ మార్పులను పరిమితం చేయడానికి స్థిరమైన శక్తి ప్రాముఖ్యతపై ప్రసంగించారు.

కేయూలో..

హనుమకొండ చౌరస్తా : సైన్స్‌తోనే మానవ జీవన గమని కేయూ వైస్ చాన్సలర్ టీ రమేశ్ అన్నారు. సెనెట్‌హాల్‌లో రీసెర్చ్, ఎంక్వైరీ అండ్ సైంటిఫిక్ టెంపర్ అంశంపై వీసీ మాట్లాడారు. రిజిస్ట్రార్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

పింగళి కళాశాలలో..

నయీంనగర్ : వడ్డేపల్లిలోని ప్రభుత్వ పింగళి కళాశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిట్లను కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ప్రిన్సిపాల్ చంద్రమౌళి, వాణీప్రసాద్, నగేశ్, సుహాసిని, రామకృష్ణరెడ్డి పాల్గొన్నారు.

వాగులో పడి వ్యక్తి ఆత్మహత్య

నడికూడ, ఫిబ్రవరి 28 : వాగులో పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో జరిగింది. దామెర పోలీసుల కథనం ప్రకారం.. కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన మేడిపెల్లి రాజ శ్రీనివాస్ (49) క్షౌర వృత్తి చేస్తూ జీవిస్తున్నాడు. కొంతకాలంగా భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 26న గొడవ జరగ్గా, మనస్తాపం చెంది గ్రామ శివారులో ఉన్న మాటు వాగులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం వాగులో మృతదేహం తేలగా చూసిన స్థానికులు వెంటనే కుటుంబ సభ్యులు, పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి వెళ్లారు. కుమారుడు కౌశిక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

టిప్పర్ ఢీకొని యువకుడి మృతి

మడికొండ, ఫిబ్రవరి 28: టిప్పర్ ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన మడికొండలో బుధవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. కాజీపేట విష్ణుపురికి చెందిన బొల్లెపోజు అఖిల్(24) అన్నాసాగరంలోని ఎస్సార్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. మడికొండ శివారు ఎల్కుర్తి రోడ్డు వద్ద జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని బైక్‌పై మడికొండ వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో మడికొండ నుంచి ధర్మసాగర్ వైపు వెళ్తున్న టిప్పర్ ఎల్కుర్తి క్రాస్ వద్ద అఖిల్ బైక్‌ను ఢీకొంది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం దవాఖానకు తరలించారు. మృతుడి తండ్రి రమేశ్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఒకరికి 20 ఏళ్ల జైలు..

కమలాపూర్, ఫిబ్రవరి 28 : మండలానికి చెందిన బాలికపై లైంగికదాడి కేసులో కోడిగూటి పెద్దస్వామికి 20ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ.10వేల జరిమానా విధించినట్లు సీఐ సంజీవ్ బుధవారం తెలిపారు. 2022లో పోక్సో చట్టం కింద పెద్దస్వామిపై పోలీసులు కేసు నమోదు చేశారు. నేరం రుజువు కావడంతో ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి అపర్ణాదేవి నిందితుడికి జైలు శిక్షతో పాటు జరిమానా విధించినట్లు సీఐ వెల్లడించారు.


శ్రీనివాస్‌ను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న

నెక్కొండ వైస్ ఎంపీపీ బీఆర్ఎస్‌దే..

నెక్కొండ, ఫిబ్రవరి 28: నెక్కొండ వైస్ ఎంపీపీ ఎన్నిక బుధవారం ఉత్కంఠభరితంగా సాగింది. చివరకు మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా బీఆర్ఎస్‌కు చెందిన అలంకానిపేట ఎంపీటీసీ, ఎంపీటీసీల మండల కన్వీనర్ కర్పూరపు శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారి డాక్టర్ బి.నర్సింహారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎన్నిక నిర్వహించారు. బీఆర్ఎస్ నుంచి కర్పూరపు శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బండారుపల్లి వినయకుమారి నామినేషన్ దాఖలు చేశారు. మొత్తం 15 మంది ఎంపీటీసీ సభ్యుల్లో శ్రీనివాస్‌కు ఎంపీపీ జాటోత్ రమేశ్‌తోపాటు సభ్యులు సంగని సూరయ్య, యాసం రమాదేవి, లింగాల అజయ్, బానోత్ కవిత, గుండవరపు అపర్ణ, బదావత్ దస్రు ఓటు వేశారు. దీంతో బీఆర్ఎస్‌కు ఎనిమిది ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థికి ఏడు ఓట్లు వచ్చాయి. వైస్ ఎంపీపీగా శ్రీనివాస్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అలంకానిపేట ఎంపీటీసీ కర్పూరపు శ్రీనివాస్ మండల పరిషత్ ఉపాధ్యక్షుడిగా ఎన్నిక కావడంతో బీఆర్ఎస్ శ్రేణులు ర్యాలీ నిర్వహించి, పటాకులు కాల్చి సంబురాలు నిర్వహించారు. బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్, పట్టణ అధ్యక్షుడు కొనిజేటి భిక్షపతి, నాయకులు సూరం రాజిరెడ్డి, మాదాసు రవి, గుంటుక సోమయ్య, కట్కూరి నరేందర్‌రెడ్డి, బోంపెల్లి రాజేశ్వర్‌రావు, గుండవరపు రవీందర్‌రావు, దేవనబోయిన వీరభద్రయ్య పాల్గొన్నారు. అలాగే, కర్పూరపు శ్రీనివాస్‌ను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న అభినందించారు.

పలువురు సీఐల బదిలీ

సుబేదారి, ఫిబ్రవరి 28 : మల్టీ జోన్-1 పరిధిలో 65మంది సీఐలను బదిలీ చేస్తూ ఇన్‌చార్జి ఐజీ రమేశ్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో వరంగల్ పోలీసు కమిషనరేట్ నుంచి మల్టీజోన్-1కు అలాట్ అయిన ముగ్గురు సీఐలు పోస్టింగ్‌లు పొందారు. రమేశ్ కరీంనగర్-2 టౌన్, పులి వెంకట్ హుజూరాబాద్ రూరల్, ఎన్ వెంకటేశ్వర్లు మంథని సర్కిల్‌కు బదిలీ చేశారు. అలాగే ఎస్ రవికుమార్, శివకుమార్, సూర్యప్రసాద్ వరంగల్ కమిషనరేట్‌కు అలాట్ అయ్యారు.

పది మంది ఎస్సైల బదిలీ రద్దు

సుబేదారి : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 26న పది మంది ఎస్సైలను బదిలీ చేసిన సీపీ అంబర్ కిశోర్ ఝా తిరిగి వారి పాత స్థానాల్లోనే కొనసాగిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి పార్లమెంట్ ఎన్నికల కోడ్ వర్తించక పోవడంతో తిరిగి యథావిధిగా కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

దొంగల ముఠా అరెస్టు

కాశీబుగ్గ, ఫిబ్రవరి 28: తాళాలు వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేసి దొంగతనాలు చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. వారి నుంచి రూ. 52 లక్షల సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు మామునూరు ఏసీపీ సతీశ్‌బాబు బుధవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి ధవళేశ్వరానికి చెందిన రాపోలు రామకృష్ణ తాపీమేస్త్రీగా పని చేస్తున్నాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లికి చెందిన పప్పుల సంపత్ ఆటోడ్రైవర్. అదే గ్రామానికి చెందిన కేతిరి కిరణ్ తాపీమేస్త్రీ. వీరు ముగ్గురు జల్సాలకు అలవాటుపడి ముఠాగా ఏర్పడ్డారు. ఆరెపల్లిలోని బుర్రి వసంతరావు, పరకాలలోని అనంతుల ఉమామహేశ్వర్, పరకాలలోని పొన్నగంటి సుజిత్‌కుమార్ ఇండ్లల్లో దొంగతనాలు చేశారు. ఇటీవల ఎనుమాముల శివారు కారల్‌మార్క్స్ కాలనీలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో వీరిపై అనుమానం వచ్చి విచారించగా, నేరం ఒప్పుకున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీఐ కిషన్, సీసీఎస్ సీఐ శంకర్‌నాయక్, ఎస్సై పోగుల శ్రీకాంత్, సీసీఎస్ ఎస్సై సంపత్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం

దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 28 : మండలంలోని ముల్కనూరులో బుధవారం రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రజాహిత యాత్ర చేపడుతున్న కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కాన్వాయ్‌పై కాంగ్రెస్ నాయకుల కోడుగుడ్ల దాడి, పలు మండలాల్లో ఫ్లెక్సీలు చింపడం, పిచ్చిరాతలు రాయడాన్ని మంత్రి ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు పైడిపల్లి పృథ్వీరాజ్, గోదెల సదానందం, సంపత్, శ్రీరామోజు శ్రీనివాస్, అంబీరు కవిత పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దొంతి

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 28: విద్యార్థులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. గురిజాలలోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల వార్షికోత్సవం మంగళవారం రాత్రి జరిగింది. ఆయన ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి ప్రణాళికలు తయారు చేసుకొని విద్యనభ్యసిస్తే జీవితంలో ఉన్న త స్థితికి చేరుకుంటారని సూచించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సర్పంచ్ గొడిశాల మమత, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్ గౌడ్, హెచ్ఎం రాంచందర్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యువత ఓటుహక్కు వినియోగించుకోవాలి

నర్సంపేటరూరల్, ఫిబ్రవరి 28 : యువత ఓటుహక్కు వినియోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి భాగ్యలక్ష్మి సూచించారు. సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలెక్టరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం (స్వీప్) ఆధ్వర్యంలో లక్నెపల్లిలోని బిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఓటుహక్కు వినియోగంపై బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా విద్యార్థులు ఓటరు చైతన్య ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భాగ్యలక్ష్మి మాట్లాడుతూ 18 ఏళ్లు నిండి ఓటుహక్కు నమోదు చేసుకొన్న యువత విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. స్వీప్ నియోజకవర్గ నోడల్ అధికారి సారయ్య, ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.

'అనుమతిలేని ప్లాట్లను కొనవద్దు'

నర్సంపేట రూరల్, ఫిబ్రవరి 28: గ్రామంలో అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్లాట్లను ఎవరూ కొనుగోలు చేయొద్దని పంచాయతీ కార్యదర్శి నీలం వీరేశ్‌కుమార్ సూచించారు. రామవరం రెవెన్యూ విలేజ్ పరిధిలో అనుమతిలేకుండా చేసిన ప్లాట్లలో జీపీ ఆధ్వర్యంలో హెచ్చరిక ప్లెక్సీలు ఏర్పాటు చేశారు. రామవరం గ్రామ శివారు సర్వే నంబర్లు 95/1, 94-2/1లో ఎకరం వ్యవసాయ భూమిలో ఎలాంటి అనుమతి లేకుండా ప్లాట్లు చేసి విక్రయిస్తున్నారని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, ఫిబ్రవరి 28: జిల్లావ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ స్కీమ్‌లో వివిధ క్యాడర్లలో ఖాళీగా ఉన్న 32 పోస్టులను భర్తీ చేసేందుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఎంహెచ్‌వో కే వెంకటరమణ తెలిపారు. వివరాలకుhttp://Warangal. telangana.gov.in వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు. అభ్యర్థులు పూర్తి